# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**• ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ • కుత్బుల్లాపూర్‌లో జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం..**
**• ఎమ్మెల్యేకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం..**



గాజులరామారం డివిజన్ ఓక్షిత్ఎన్‌క్లేవ్‌లో ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం

దుండిగల్,నవంబర్14: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్ పరిధి, సూరారం డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు మహిళలు, యువకులు, స్థానిక నాయకులు గణేశ్, అవినాశ్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వివేకానంద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం న్యాశివాలయనగర్‌లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఇతర నేతలు పాల్గొన్నారు.

**గాజులరామారం డివిజన్ పరిధిలో..**

గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరినగర్, ఓక్షిత్ఎన్క్లేవ్ తదితర ప్రాంతాలల్లో ఎమ్మెల్యే వివేకానంద్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రిస్టేన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్‌లో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు.

• చింతల్ డివిజన్ పరిధి,రోడామిస్త్రీనగర్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇన్‌చార్జి బద్రుద్దీన్, నాయకులు మక్సూద్ ఆలీ, డా.హుస్సేన్ తదితరులు పాల్గొని ముస్లిం మైనార్టీల మద్దతు వివేకానంద్‌కే ఉందన్నారు.

• కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్‌లోని సుభాశ్‌నగర్‌లో గడపగడపకు బీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మహిళానాయకురాలు పద్మావతి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**ఎమ్మెల్యేకు మద్దతుగా నేతల ప్రచారం..**

నిజాంపేట్ కార్పొరేషన్, రాజీవ్‌గృహకల్ప సముదాయంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 30వ డివిజన్ కేఎన్ఆర్ కాలనీలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు రంగరాయప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ సునీల్‌రెడ్డి, వడ్ల నాగేశ్‌చారి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



చింతల్ డివిజన్ రోడామిస్త్రీనగర్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీ ఇన్‌చార్జి బద్రుద్దీన్



సూరారం డివిజన్ హన్‌మాన్ నగర్‌లో..



నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 30వ డివిజన్‌లో డిప్యూటీమేయర్ ధన్‌రాజుయాదవ్, పార్టీ నిజాంపేట్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ తదితరులు



నిజాంపేట్ కార్పొరేషన్, రాజీవ్‌గృహకల్పలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం

## సమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన కార్యకర్తలు

దుండిగల్,నవంబర్14: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ప్రభుత్వవిప్, ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్‌రాజును మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ, తమ కాలనీలు, బస్తీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు.

## ఓటు వేయడం మన అందరి బాధ్యత



కుత్బుల్లాపూర్,నవంబర్14: ఈ నెల 30న జరిగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు బాధ్యతతో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని జీహెచ్ఎంసీ అధికారులు విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్ వినాయక్‌నగర్‌తో పాటు ఇతర కాలనీల్లో సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులకు ఓటు తప్పనిసరిగా వేయాలని విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రధాన చౌరస్తాలు, ఇతర రద్దీ ప్రాంతాల్లో బోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది

## తాళం పగులగొట్టి ఇంట్లో బంగారు ఆభరణాల చోరీ

జగద్గిరిగుట్ట, నవంబర్ 14: కుటుంబసభ్యులు ఊరెళ్లగా దొంగలు ఇంట్లో చోరీకి పాల్పడిన సంఘటన జగద్గిరిగుట్టలో జరిగింది. బాధితులు, పోలీసుల వివరాలమేరకు .. భూదేవిహిల్స్‌లో నివాసముండే వెంకటరాజు ప్రైవేటు ఉద్యోగి. దీపావళి పండుగ నేపథ్యంలో కుటుంబలతో కలసి ఈనెల 12న స్వగ్రామం అయిన వరంగల్ వెళ్లారు. ఊరినుంచి మంగళవారం తిరిగివచ్చేరికి తాళం పగులగొట్టి కనిపించింది. ఇంట్లో వస్తువులు చెల్లాచెదరుగా పడిఉన్నాయి. బీరువాలో గమనించగా అందులో ఉన్న ఏడుతులాల బంగారు నగలతోపాటు వెండి భరణాలు చోరీ చేసినట్టు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

జీడిమెట్ల, నవంబర్ 14 : జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ బీ బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి జమెదార్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో రవీందర్ రెడ్డి, నవీన్ కుమార్‌లతో పాటు వంద మంది యువకులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, ప్రధాన కార్యదర్శి హజ్రత్ అలీ, నాయకులు బాబుగౌడ్, శశిధర్, లక్ష్మయ్య, వెంకటేశ్, సయ్యద్ సాజిద్, మెట్ల శ్రీను, నాని, ఇంద్రా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


• రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్‌కు చెందిన వసీం బాయ్ తో పాటు 50 మంది యువకులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు రమీ గౌడ్, అల్లావుద్దీన్, ఆసం తదితరులు పాల్గొన్నారు.

• సూరారం డివిజన్ హనుమాన్ నగర్‌కు చెందిన అవినాశ్, హరీశ్ ల ఆధ్వర్యంలో 200 మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్ పాల్గొన్నారు.


• జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్వి కో ఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు , మహిళలు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్ పాల్గొన్నారు.

**వివేకానంద్‌కు మేదర సంఘం మద్దతు ..**

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా చింతల్‌లో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మేదర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ముకుందం, హనుమంతు, కోశాధికారి ఎం.గంగాధర్, సంఘం సభ్యులు కె.వీరేశ్, రాజేందర్, శివ శంకర్, దుర్గేశ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



గిరినగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్‌లో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

## హాయిగా సేదతీరేలా..

**• వాకింగ్, సైక్లింగ్, యోగా, సాహసక్రీడలు, వనభోజనాలకు వసతులుగా.. పార్కులు**
**• ఒత్తిడి నుంచి ఆటవిడుపు.. ఇంటిల్లిపాదికి ఆహ్లాదం**
**• సరికొత్త విహార ప్రాంతాలుగా రూపకల్పన**

కుత్బుల్లాపూర్,నవంబర్14: ఉమ్మడి ప్రభుత్వ హయాంలో పార్కుల స్థలాల కబ్జాలకు అంతులేకుండా పోయింది. ఉన్న పార్కుల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో పాటు కనీస మౌలిక వసతులకు నోచుకోకుండా మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ వీటన్నింటికి చెక్ పెడుతూ పార్కులను పచ్చలహారంగా, ఆహ్లాదకరంగా మార్చారు. నగరంలోని ప్రతి కాలనీలో ఒక పార్కును ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేసింది. కోట్ల రూపాయలను వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వందల సంఖ్యలో పార్కులను మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు దక్కింది.

• సుభాష్‌నగర్ డివిజన్ పరిధి ఎస్ఆర్‌నాయక్ నగర్‌లో దాదాపుగా 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రశాంతివనాన్ని అభివృద్ధి చేశారు.
• సూరారం టీఎస్ఐఐసీ కాలనీలో స్పోర్ట్స్‌థీమ్ పార్కు అభివృద్ధికి రూ.2.30 కోట్లు
• దుండిగల్ మున్సిపాలిటి పరిధిలో 11 పార్కులు రూ. 96 లక్షలు
• గాజులరామారం సర్కిల్ పరిధిలో 22 పార్కులు రూ.3,129.36 లక్షలు
• నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 65 పార్కులు రూ. 1752.65 లక్షలు

• 450 హెక్టార్లలో 'ప్రాణవాయువు' పార్కు కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా గాజులరామారంలో ఉన్న ప్రాణవాయువు అర్బన్‌ఫారెస్ట్ పార్క్ సుమారు 450 హెక్టార్‌లో రూ.11.37 కోట్లతో అభివృద్ధి చేశారు. ఓపెన్ జిమ్‌లు, వాకింగ్‌ట్రాక్‌లు, సైక్లింగ్, యోగా, సాహసక్రీడలు, వనభోజనాలకు వేదికగా నిలిచాయి.



జీడిమెట్ల డివిజన్‌లో అభివృద్ధి చేసిన పార్కు